క్లుప్తంగా

బాలామృతం తయారీపై అవగాహన



బాలామృతంతో బిస్కెట్లు తయారు చేస్తున్న అంగన్‌వాడీ వరలక్ష్మి

ఏలూరు (టూటౌన్): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక మోతేవారితోట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పిల్లల తల్లులకు బాలామృతం తయారు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త డి.వరలక్ష్మి బాలామృతంలో ఉండే ప్రొటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ బి1, బి2, బి 12, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, నయాసిన్, జింక్ మొదలైన వాటి గురించి వివరించారు. పిల్లలు పుట్టిన నాటి నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు చాలా వేగంగా అభివృద్ధి చెందుతారని, బాలామృతం పెట్టడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బాలామృతంతో బిస్కెట్లు తయారు చేసి తల్లులకు చూపించారు. పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వటం నేరం



మైనర్లు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వరప్రసాద్

ఏలూరు టౌన్: మైనర్లకు మోటార్ సైకిళ్లు ఇవ్వడం నేరమని ట్రాఫిక్ సీఐ కేవీఎస్ వరప్రసాద్ అన్నారు. ఏలూరులోని పలు ప్రాంతాల్లో ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని వారికి చలానా విధించారు. మైనర్లు వాహనాలు నడపడంపై వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ స్టేషన్ వద్ద అవగాహన కల్పించారు. మైనర్లకు మోటార్ సైకిల్ ఇచ్చినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని సీఐ వరప్రసాద్ హెచ్చరించారు.

మెస్ నాణ్యత పెంచాలి

ఏలూరు (టూటౌన్): నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులల ఆందోళనకు సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎ.రవి మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మెస్ నాణ్యతను పెంచాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు.

జగన్ పాలనలో నెరవేరిన బీసీ ఆశలు

- కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్స్‌కు స్థలాలు, నిధుల కేటాయింపు
- బీసీ సంఘాల హర్షం

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీసీ సామాజిక వర్గాల వారికి అన్నిరంగాల్లోనూ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుండడంతో బీసీల ఆశలు నెరవేరుతున్నాయి. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఏలూరు నియోజకవర్గంలోని పలు బీసీ సంఘాలకు కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి స్థలాలు, నిధులు కేటాయిస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో బీసీ సంఘాలు తమ జిల్లా కార్యాలయాల ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నారు. ఏలూరులో యాదవ సంఘం జిల్లా, నగర కార్యాలయానికి 350 గజాల స్థలం, ఎమ్మెల్యే, ఎంపీ నిధులు రూ.14 లక్షలు అందించారు. రజక సంఘానికి స్థలం, రూ.14 లక్షలు ఎంపీ, ఎమ్మెల్యే నిధులు అందించారు. తెలుకుల సంఘానికి 500 గజాల స్థలం, రూ.10 లక్షలు నిధులు, శ్రీశైన సంఘానికి ఎంపీ, ఎమ్మెల్యే నిధులు రూ.14 లక్షలు అందించారు. తాజాగా గౌడ, నాయీబ్రాహ్మణ సంఘాలకు స్థలాలతో పాటు రూ.10 లక్షలు చొప్పున నిధులు అందించారు. ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగే పనిలేకుండా వైఎస్సార్ సీపీ పాలనతో తమ కలలు సాకారమవుతున్నాయని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





నిర్మాణంలో ఉన్న జిల్లా యాదవ సంఘ భవనం, స్థలం, నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయీబ్రాహ్మణులు (ఫైల్)

బీసీలకు అండగా ఎమ్మెల్యే



బీసీలకు కొండంత అండగా ఎమ్మెల్యే ఆళ్ల నాని నిలుస్తున్నారు. బీసీ సామాజిక తరగతుల ప్రజలకు మేలు చేస్తున్నారు. గత పాలకుల మాదిరిగా మాటలు చెప్పకుండా చేతల్లో చేసి చూపెడుతోన్న సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు ధన్యవాదాలు. వచ్చే ఎన్నికల్లో బీసీలు సీఎం జగన్‌కు తిరిగి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

– లక్కోజు రాజగోపాలాచారి, అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఏలూరు అర్బన్

స్థలం, నిధులు ఇచ్చారు



అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, నగర కార్యాలయాల నిర్మాణంతో పాటుగా కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అడిగిన వెంటనే స్థానిక ఏటిగట్టు ప్రాంతంలో 350 గజాలు స్థలం, ఎమ్మెల్యే నిధులు రూ.7 లక్షలు, ఎంపీ నిధులు రూ.7 లక్షలు ఇచ్చారు. దీంతో యాదవ సంఘ భవనాన్ని నిర్మిస్తున్నాం. ఎమ్మెల్యే నానికి, సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– చిదరబోయిన శ్రీనివాసరావు, అధ్యక్షుడు, జిల్లా యాదవ సంఘం, ఏలూరు

కల నెరవేరింది



ఎన్నో ఏళ్ల నాటి మా కల నెరవేరింది. నాయీబ్రాహ్మణ సంఘం కార్యాలయం, కమ్యూనిటీ హాలు నిమిత్తం 500 గజాల స్థలం, రూ.10 లక్షల నిధులు కేటాయించి ఎమ్మెల్యే నాని తన పెద్ద మనస్సును చాటుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల రక్షణకు జీఓ నెం.50 విడుదల చేసింది. దేవస్థానాల ట్రస్టు బోర్డుల్లో స్థానం కల్పించింది.

– కింజంగి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నాయీబ్రాహ్మణ సంఘం, ఏలూరు

సీఎం జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం సాకారం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమవుతోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం రాత్రి లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎంఆర్‌సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకి సాగారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజావసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నిరుద్యోగులకు ఉద్యోగ మేళాల ద్వారా జీవనోపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని దళితవాడలో ఇంటి స్థలాలు లేని 10 మందికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు మేక గంగాధరరావు, స్థానిక నాయకులు మాదాల సుబ్బారావు, పాకలపాటి ఫిలిప్, కామిరెడ్డి నాని, వేమూరి జితేంద్ర, మాజీ ఎంపీటీసీ చోడిశెట్టి ప్రభావతి, వెంకన్న, తాతా సత్యనారాయణ, మద్దాల శ్యామ్, రాజేష్, చిట్టిబొమ్మ జగదీష్, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

గౌడ సంఘ అధ్యక్షుడిగా రమాశంకర్

పెదవేగి : దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడిగా మట్టా రమా శంకర్‌ను మంత్రి, రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్ ప్రకటించారు. శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారని రమా శంకర్ తెలిపారు. త్వరలో దెందులూరు నియోజకవర్గంలో ఏపీ రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్, మేకా శేషుబాబు, ఎంపీ మార్గాని భరత్, కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ జగన్నాథ రావు (బోల్లయ్య) , ఉప్పాల హారిక రాము, మన గౌడ సంఘ స్టేట్ కమిటీ సభ్యులు, దెందులూరు నియోజకవర్గ గౌడ జాతి సభ్యులు అందరితో కలిసి 10,000 వేల మందితో నియోజకవర్గ గౌడ కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. మట్టా రమా శంకర్‌ను స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, దెందులూరు యోజకవర్గ గౌడ కుటుంబ సభ్యులు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రమాశంకర్‌ను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శంకర్‌ను సత్కరిస్తున్న మంత్రి, రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

పెదవేగి: ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం జానంపేట మరియపురం క్యాంపస్‌లో లయన్స్ ఇంటర్నేషనల్, ఏలూరు విజన్ లయన్స్ క్లబ్, డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ చుక్కా అవినాష్ రాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు శిబిరానికి వచ్చిన వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ సుగర్ వ్యాధి నిపుణుడు కొడాలి రామ్ ప్రవీన్, బుర్ర మురళీకృష్ణ, హాస్పిటల్ గైనకాలజీ, నిపుణులు అనూష, గుడ్ సామ్ రిటన్ హాస్పిటల్ జనరల్ వ్యాధి నిపుణులు చంద్ర, సూర్య హాస్పిటల్ డాక్టర్ జి సాహితీ, గుడ్ సామిరెడ్డి హాస్పిటల్ ఆర్థోపెడిక్ నిపుణులు అక్బర్ బాషా, సూర్య హాస్పిటల్ డాక్టర్ ఆలీ, డాక్టర్ జీఎస్ ప్రకాష్, ఫిజీషియన్ క్రాంతి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈకార్యక్రమంలో ఫాదర్ మథ్యూస్ కొల్లి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి చేయూత



డ్రైవర్ కుటుంబానికి చెక్కు అందిస్తున్న సూపరింటెండెంట్ శశిధర్, సభ్యులు

ఏలూరు రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం చేయూత ఇచ్చింది. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గుళ్లపూడి కామరాజు ఆగస్టు 26న మృతి చెందాడు. కామరాజుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లాడు ఉన్నారు. డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తి వేణుగోపాలస్వామి, అసోసియేట్ అధ్యక్షుడు ఆళ్ల తాతారావు, ప్రధాన కార్యదర్శి కేఎస్‌వీ జమలయ్య, ఉపాధ్యక్షుడు జి.ఈశ్వరరావు, నగరపాలక సూపర్‌వైజర్ జాన్ తదితరులతో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ శశిధర్ చేతుల మీదుగా కామరాజు కుమారుడికి రూ.10 వేలు అందజేశారు. కామరాజు కుటుంబీకులకు ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని సూపరింటెండెంట్, సభ్యులు హామీ ఇచ్చారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక గడియార స్తంభం రోడ్డులో దేవదాయ శాఖ పరిధిలోని శ్రీ అన్న, వస్త్ర, వైద్య, విద్యాదాన సమాజానికి నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సమాజం కార్య నిర్వహణాధికారి సీహెచ్‌వీ నాగముణేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి జారీ చేసిన నోటీసుల ప్రకారం ఆసక్తి ఉన్నవారు 20 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

నేడు వైద్య శిబిరం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): లైన్స్‌క్లబ్ ఆఫ్ ఏలూరు గోసంరక్షణ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వాస్క్యులార్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు నల్లా కాశీ విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే శిబిరంలో రక్తనాళాల వైద్య పరీక్షలు, రూ.4500 విలువైన కలర్ డాప్లర్ ఆల్ట్రా సౌండ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

షాపు యజమానికి బురిడీ

జంగారెడ్డిగూడెం: ఆటోమొబైల్ షాపు యజమానిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించి రూ.99 వేలు కాజేసిన ఘటన శనివారం జంగారెడ్డిగూడెంలో జరిగింది. ఎస్సై ఆర్ మల్లికార్జునరెడ్డి కథనం మేరకు వంకదారి రామకృష్ణ షాపునకు ఒక వ్యక్తి వచ్చి సామాను కొన్నాడు. ఆ వ్యక్తి ఒక ఫోన్ నెంబర్ ఇవ్వగా, రామకృష్ణ రూ.1 ఫోన్‌పే చేశాడు. అనంతరం ఒక నంబర్‌కు కాల్ చేసుకోవాలని అడుగగా రామకృష్ణ ఇవ్వడంతో అతని సెల్ నుంచి రూ.99 వేలు కాజేశాడు. రామకృష్ణ ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	19
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	24
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	33
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	05
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	15
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	21
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	23
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	18
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	21
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	31

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	20	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	38	చిక్కుడు కాయలు	96
వంకాయలు (కాంతులు)	40	చామదుంపలు	36
వంకాయలు (తెలుపు)	36	ములక్కాడలు	05-07
బెండకాయలు	20	కంద	40
పచ్చిమిర్చి	38	బీట్‌రూట్	38
కాకర కాయలు	28	కీరా దోస	40
బీరకాయలు	34	ఫ్రెంచ్‌బీన్స్	88
క్యాబేజీ	44	అల్లం	120-240
క్యారెట్	36	కొత్తిమీర (కట్ట)	35
దొండకాయలు	26	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	32	తోటకూర	12
గోరుచిక్కుడు	34	గోంగూర	06
దోసకాయలు	24	పుదీనా	05
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	78
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	40
		నిమ్మకాయలు (డజను)	--

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష మరో అధ్యాయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం కవ్వగుంటలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అక్కడి డాక్టర్లతో, రోగులతో మాట్లాడారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా చూడాలని సంబంధిత వలంటీర్లు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ సమస్యలతో వైద్యుల వద్దకు వచ్చిన వారిని ఎమ్మెల్యే దగ్గరుండి వైద్యసేవలను పర్యవేక్షించారు. ఐసీడీఎస్ బృందం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లోని పౌష్టికాహార పదార్థాలను ఎమ్మెల్యే రుచి చూసి తయారీదారులను అభినందించారు. కవ్వగుంటలో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పానుగంటి నరేష్ ఆయన తండ్రి పానుగంటి రాఘవరావు, తాత పానుగంటి గోపాలరావు పేరున భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా నరేష్‌ను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ మద్దాల వాణి, గొడుగు కిరణ్, మాజీ సర్పంచ్‌లు మద్దాల నాగయ్య, పామర్తి వీరయ్య, నిమ్మల సుబ్బారావు, కనుమూరి రెడ్డియ్య, మల్లవెల్లి సామ్యూయేల్, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వట్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

అందరికీ ఆరోగ్యం.. ప్రభుత్వ విధానం

దెందులూరు: అందరికీ సంపూర్ణ ఆరోగ్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ విధానమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. శనివారం జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. జోగన్నపాలెం, ఇతర శివారు ప్రాంతాల నుంచి 272 మందికి వివిధ విభాగాల్లో వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, వైద్య బృందం ఉన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష పథకం

పెదపాడు: వైద్యం చేయించుకోలేని పేదలకు జగనన్న సురక్ష పథకం వరం లాంటిదని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరులో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించి, ఐసీడీఎస్ వర్కర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య సురక్ష పథకంలో అందిస్తున్న సేవలపై ఆమె ఆరా తీసారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గుజ్జుల నవీన్, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఎంపీటీసీలు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనాన్ని పరిశీలిస్తున్న గంజిమాల దేవి

కుక్కునూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి పరిశీలించారు. మండలంలోని కుక్కునూరు, చిరవెల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, కుక్కునూరు కస్తూర్బా, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, మాధవరం రేషన్ షాపు, గొపరాజుగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని భోజన పథకంలో చిన్న, చిన్న లోపాలను గమనించి వాటిని సరిచేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం రుచికరంగా విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, వారు కడుపునిండా భోజనం చేస్తేనే విద్యార్థుల శారీరక ఎదుగుదల సక్రమంగా ఉంటుందన్నారు. ఆమె వెంట రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు, ఎంఈఓ ఉన్నారు.

10న మినీ జాబ్‌మేళా

జంగారెడ్డిగూడెం: డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ – స్కిల్ ఏపీ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఈ నెల 10వ తేదీన బుట్టాయగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలోని 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (సీడాఫ్), జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ, టీం లిస్, జేగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులు పాల్గొంటారని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిజిటల్ ఇండియాపై లేఖా రచన పోటీలు

గణపవరం: భారత ప్రభుత్వ తపాలాశాఖ, గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా అనే అంశంపై జాతీయ లేఖా రచన పోటీలను నిర్వహించారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ఉత్తరంపై లేఖారచన పూర్తిచేసి వాటిని తాడేపల్లిగూడెం ఎస్పీఓస్‌కి పోస్ట్ చేశారు. గెలుపొందిన విద్యార్థులకు సర్కిల్ స్థాయి, జాతీయ స్థాయి బహుమతులు అందజేస్తారని గణపవరం పోస్ట్ మాస్టర్ శివకుమార్ తెలిపారు. సర్కిల్ స్థాయిలో మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ.10వేలు, మూడో బహుమతి రూ.5వేలు, జాతీయస్థాయిలో మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ. 25 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు ఇస్తారన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ నిర్మలకుమారి, తెలుగు విభాగం అధ్యాపకుడు జి.వెంకటరమణ అభినందించారు.